మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శుక్రవారం 19 జనవరి 2024 పేజీలు 8

# దేశమంతా జైశ్రీరామ్ నినాదమే

## - మాజీ ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డి



**పాలమూరు మెజర్‌న్యూస్ :** నేడు భారతదేశంలో ఎక్కడ చూసినా జైశ్రీరామ్ నినాదమే వినపడుతుందని మాజీ ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 500 సంవత్సరాల తరువాత అయోధ్య నగరాన్ని పరిపాలించిన రాముడు సీత, లక్ష్మణ, ఆంజనేయ సమేతంగ 22వ తేదీన అయోధ్యలో జరగబోయే ఆ విబిజిత్ లగ్నంలో దర్శనమిస్తున్నారన్నారు. ఆరోజున ప్రజలందరూ ఇల్లు శుభ్రం చేసుకుని ఇంటి ముందు ముగ్గులు వేసి ఐదు ద్వీపాలు వెలిగించి వేడుక జరుపుకోవాలని కోరారు. పాలమూరు ప్రజల ఆశీర్వాదంతో తాను కార్యక్రమంలో పాల్గొనబోతున్నట్లు తెలిపారు. రాష్ట్ర జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో, అష్ట అష్టైశ్వర్యాలతో ఉండాలని భగవంతుని కోరుతానన్నారు. ఆ రోజున వ్యాపార సంస్థలన్నీ స్వచ్ఛందంగా బంద్ చేసి లైవ్ కార్యక్రమాన్ని చూడాలని కోరారు. భారతీయ జనతా పార్టీ శ్రమించి ప్రజల మధ్యలో ఉండి ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలను ఏవి సక్రమంగా అమలు చేయలేక పోయిందన్నారు. కేంద్ర పథకాలు, కేంద్ర ప్రభుత్వం సహకారం లేకుండా రాష్ట్ర సంక్షేమ పథకాలు అమలు కావనేది ప్రజలకు అందరికీ తెలుసన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ప్రధాని మోడీకి భారత దేశ ప్రజలు అండగా ఉండి మరోసారి అధికారాన్ని ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రతిక సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడగల బాలరాజు, ఏపీ మిథున్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ వర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బుచ్చిరెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య ,శ్రీరాములు, రమేష్ ,రఘురాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీలను అభివృద్ధి చేసేందుకు..

# పకడ్బందీగా ప్రణాళికలను చేసుకోవాలి

## - అదనపు కలెక్టర్ కుమార్ దీపక్

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లాలోని 457 గ్రామ పంచాయ తీలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలను పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, కార్యదర్శులు పకడ్బందీగా తయారు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కుమార్ దీపక్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడారు. పంచాయతీ రాజ్ శాఖ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిధులు కేటాయించడం జరుగుతుందని చెప్పారు. సబ్‌కి యోజనయోజన సబ్‌కి వికాలస్ పథకంను అమలు చేసేందుకు కృషి చేయాలన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం 9 థీమ్‌లను ఎంపిక చేయడం జరిగిందన్నారు. పేదరికంలేని, మేరు గైనా జీవనోపాధి కల్పించే గ్రమాంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక చేయాలన్నారు. గ్రామంలో అందరు



2లో



# గ్రామాభివృద్ధిలో ఎంపీడీవోలు, ఎంపీఓల పాత్ర కీలకం

## - జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్

**గద్వాల మేజర్‌న్యూస్:** గ్రామీణ అభివృద్ధిలో ఎంపీడీవోలు, ఎంపీ ఓలు పాత్ర కీలకమని, గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ అన్నారు. గురువారం జిల్లా ఐడిఓసి కాన్ఫరెన్స్ హాలులో ఎంపీడీవోలు ఎంపీఓ లతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధిలో మండల ఎంపీడీవోలు, ఎంపీ ఓలు పనుల అభివృధికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఒక్కో మండల ఎంపీడీవో, ఎంపీవోలను వారు చేసే పనుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల పరిషత్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలలో జరుగుతున్న పనులను గురించి ఎంపీడీవోలు వివరించారు. డిఆర్‌డిఏ, డిపిఓ పరిధిలో చేసే పనుల వివరాలను అడిగి తెలుసు కున్నారు. గ్రామపంచాయతీలో లోని ప్రతి సమస్యకు స్పందించే విధంగా మండల అధికారులు కృషి చేయాలన్నారు. గ్రామాలలో త్రాగునీరు పారిశుద్ధ్యం, నర్సరీ,సెగ్రిగేషన్ షెడ్, హౌస్‌టాక్స్, లేబర్ పనులు తదితర పనులపై తరచూ గ్రామపంచాయతీ కార్యదర్శులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి మీరు చేసే పనుల పురోగతి పై రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు సమావేశంలో అదనపు కలెక్టర్ (స్తానిక సమస్తలు) అపుర్వే చౌహాన్, డిఆర్‌డిఏ కాంతమ్మ, డిపిఓ శ్యాం సుందర్, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంపిఓలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో

# గెలుపే లక్ష్యంగా పనిచేస్తాము

## - చల్లా వంశీ చంద్ రెడ్డి



**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్ :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో టికెట్ ఎవరికి వచ్చిన అధిష్టానం నిర్ణయాన్ని గౌరవిస్తూ కాంగ్రెస్ గెలుపేలక్ష్యంగా పని చేస్తామని సిడబ్ల్యూసి మెంబర్ చల్లా వంశీ చంద్ రెడ్డి అన్నారు. గురువారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్రం లోని 17 లోక్ సభ నియోజకవర్గం పరిధిలోని పార్లమెంట్ నియోజకవర్గం స్థాయి ప్రతినిధుల సమీక్షా సమావేశం మహబూబ్ నగర్‌లో నిర్వహించారు. సమావేశంలో వంశీ చంద్ రెడ్డి తోపాటు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివషేనారెడ్డి, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. వంశీ మాట్లాడుతూ రాష్ట్రంలోని 17పార్లమెంట్ నియోజకవర్గంలకు సంబందించిన భవిష్యత్తు కార్యక్రమం గురించి చర్చించామని తెలిపారు. జిల్లా, మండల, గ్రామస్థాయి కమిటీలను బలోపేతం చేయడానికి తీసుకోవలసిన నిర్ణయాలను చర్చించామని తెలిపారు. ఇప్పటివరకు ప్రతి కాంగ్రెస్ సైనికుడు గత ప్రభుత్వ అవినీతి పాలనకు వ్యతిరేకంగా పని చేయడం జరిగిందన్నారు.ఇప్పుడు ప్రభుత్వం అందిస్తున్న ఫలాలు ప్రజలకు అందేలా చేయడం కాంగ్రెస్ సైనికుల తక్షణ విది అన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లా, ప్రతి మండలం, ప్రతి గ్రామం, ప్రతి గడపకు కాంగ్రెస్ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందేలా యువజన కాంగ్రెస్ ప్రతినిధులు కృషి చేస్తారని పేర్కొన్నారు.కాంగ్రెస్ భావజాలం నర నరాన నింపుకున్న

మిగతా 2లో

## పకడ్బందీగా ప్రణాళికలను చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆరోగ్యంగా ఉండేందుకు అవగాహన కల్పించి తగిన పనులు చేయాలన్నారు. చైల్డ్ ఫ్రేండ్లీ విలేజ్‌గా తయారు చేయాలన్నారు. గ్రామ ప్రజలందరు సరిపడా తాగునీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. క్లీన్ %ఢ% గ్రీన్‌లో భాగంగా పారిశుధ్య నివారణ, వీదుల రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. గ్రామస్థులకు స్వయం సమృద్ధి, మౌళిక సదుపాయాలు కల్పించడంలో ప్రణాళికలు రూపోందించా లన్నారు. గ్రామాలలో ప్రజలకు భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అన్ని రంగాలలో గ్రామాలు అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలన్నారు. స్వయం సహాయక బృందాల ఏర్పాటు చేసి బ్యాంకుల ద్వారా వ్యాపారం, ఉపాధి పొందేందుకు సంబందిత అధికారులు సమన్వయంతో ప్రణాళికలు రూపోందించాలన్నారు. గ్రామాలలో సీసీ రోడ్డు వేయడమే కాకుండ మరిన్ని అభివృద్ధి పనులు చేసేందుకు ప్రయత్నాలు చేయాలన్నారు. యువతకు శిక్షణ ఇచ్చి ప్లేస్ మెంట్ జాబ్ ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ నిబంధనల ఖచ్చితంగా పాటించాలని ఆదేశాలు జారి చేశారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యము వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఉద్యోగం చేయడం ఇష్టము లేకపోతే రాజీనామా చేసి వెళ్లాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఆర్డీఏ పీడీ నర్సింగరావు, జడ్పీ సీఈఓ ఉషారాణి, డీపీఓ కృష్ణ కొల్లాపూర్, నాగర్ కర్నూల్ నియోజకవర్గాల మండలాల డిఎల్పీఓలు, యంపీడీఓలు, యంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేస్తాము

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ సైనికులు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం కోసం నిరంతరం కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.రాహుల్ గాంధీ చేపట్టి న జోడో న్యాయ్ యాత్ర సిద్ధాంతాలు, ఉద్దేశ్యాలు ప్రజలకు వివరించాలని ప్రతిని ధులకు సూచించారు. రానున్న పది పదిహేను రోజుల్లో మళ్లీ సమావేశం నిర్వ హిస్తామని తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లోని రెండు పార్లమెంట్ స్థానాలు అత్యధిక మెజార్టీ తో కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

## అగ్నిప్రమాదంలో ఎండుమిర్చి దగ్దం - రూ.2.50 లక్షలు నష్టం



**లింగాల, మేజర్‌న్యూస్:** వ్యవసాయం పొలంలోని కల్లంలో ఆరబెట్టిన ఎండుమిర్చి ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో దగ్ధమైన ఘటన గురువారం ఆల స్యంగా వెలుగులోకి వచ్చింది. మండల పరిధిలోని బాకారం గ్రామానికి చెందిన రైతు కడుకుంట్ల శ్రీపతి తన వ్యవసాయ పొలంలో రెండున్నర ఎకరాల్లో మిర్చి పంట సాగు చేశాడు. మిర్చి పంట తెంచి తన కల్లంలో రోజువారి లాగా ఆరబె ట్టాడు. బుధవారం ఉదయం పొలానికి వెళ్లి ఆరబెట్టి వచ్చాడు తిరిగి సాయంత్రం వెళ్లి చూడగా పంట కాలిపోయి ఉన్నది. కల్లం పక్కన ట్రాన్స్ఫార్మర్ ఉండడంతో ట్రాన్స్ఫార్మర్ ద్వారా నిప్పులు చెలరేగి గడ్డి కాలి ఆరబెట్టిన మిర్చి కాలి బూడిదయ్యిందన్నారు. ఎండుమిర్చి విలువ రూ.2.50 లక్షలు ఉంటుందని రైతు తెలిపారు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని రైతు కోరారు. గురువారం మండల వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి సంఘటన స్థలానికి వెళ్ళి పరిశీలించారు.

## మండల యూత్ అధ్యక్షుల నియామక పత్రం అందజేసిన శివసేన రెడ్డి



**మూసాపేట్ మేజర్ న్యూస్** మహబబ్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి సమక్షంలో మండల మూసాపేట మండల నందిపేట గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా లక్ష్మీ కాంత్ రెడ్డిని నియమిస్తూ నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీనిబలోపేతం చేయడానికి అన్ని విధాలు చేస్తున్న కృషిని పార్టీ గుర్తించి నా యువతధ్యక్ష పదవి ఇచ్చినందుకు పార్టీకి రుణపడి ఉంటానని అన్నారు

# సూచిక బోర్డుల ఏర్పాటు చేయుండి మహాప్రభో !



**అలంపూర్ మేజర్ న్యూస్:** ఎమ్మిగనూరు మార్గంలో ప్రయాణికుల ఇక్కట్లు. మంత్రాలయం, నాగులదిన్నె, ఆదోని, బళ్లారి లాంటి ముఖ్య పట్టణాలకు వెళ్లే ప్రయాణికులకు అయిజ %=ఢదీ% గెస్ట్ హౌస్ వద్ద సూచిక బోర్డు లేక చాలా మంది ప్రయాణికులు కర్నూల్ రోడ్డు మార్గంలో కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసి వెనుదిరిగి వస్తున్నారు. నాగులదిన్నె బ్రిడ్జి ప్రారంభోత్సవం జరిగిన తరువాత తెలంగాణ రాష్ట్రం నుంచి రాయలసీమ, కర్ణాటకలోని కొన్ని ముఖ్య ప్రాంతాలకు ఈ మార్గంలో దూరం తగ్గటం వల్ల చాలా మంది ప్రయాణికులు అయిజ మీదుగా అటు వెళుతూ ఉంటారు. ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు కానీ అధికార యంత్రాంగం కానీ ఇక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేసే విషయంలో శ్రద్ధ చూపకపోవటంపై ప్రయాణికులు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి అయిజ ఆర్‌అండ్ బీ గెస్టుహౌస్ వద్ద ముఖ్య ప్రాంతాలను సూచిస్తూ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.

## గురుకులాలలో ఐదవ తరగతి, ఇంటర్ ప్రవేశానికి తుది గడువు ఈనెల 20



**లింగాల, మేజర్ న్యూస్:** సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 2024 25 సంవత్సరానికి ఐదవ తరగతి ఇంటర్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి తుది గడువు ఈనెల 20 అని లింగాల సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ డి. బాలస్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు జనవరి 20 లోగా ఆన్ లైన్ లో రూ.100 రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గురుకుల ప్రవేశాల కోసం ఎస్సీ, ఎస్టీ ,బీసీ పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఐదో తరగతి ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న ఉంటుందని. ఇంటర్మీడియట్ కోసం రూ.200 ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 4న ఉంటుందని తెలిపారు. గురుకులాలలో నాణ్యతతో కూడిన విద్య పోషక విలువలు కలిగిన భోజనం బ్రేక్ ఫాస్ట్ స్నాక్స్ ఉచిత పుస్తకాలు నోట్బుక్కులు మూడు జతల యూనిఫాం అందిస్తారని చెప్పారు ఒకసారి ఐదో తరగతి అడ్మిషన్ పొందితే ఇంటర్ వరకు కార్పోరేట్ పాఠశాలకు దీటుగా విద్యనందించడుతుందని తెలిపారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ప్రకటనలో కోరారు.

## జిల్లా ఎస్టీసెల్ కన్వీనర్‌గా తారాసింగ్, సలహాదారుగా ఠాగూర్ నాయక్ నియామకం



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** రాష్ట్ర అధ్యక్షులు బెల్లయ్య నాయక్ చేతుల మీదుగా మహబూబ్నగర్ జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు విస్లావత్ లింగంనాయక్ గారి ఆధ్వర్యంలో జిల్లా ఎస్టీ సెల్ జిల్లా కమిటీలోకి ఉమ్మడి కొల్లూరు గ్రామానికి చెందిన విస్లావత్ తారాసింగ్ నాయక్ జిల్లా ఎస్టీ సెల్ కన్వీనర్ గా , విస్లావత్ ఠాగూర్ నాయక్ ఎస్టీ సెల్ జిల్లా సలహాదారుగా, మరియు ఎస్టీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ గా విస్లావత్ ప్రతాప్ సింగ్ నాయక్ నియామకపత్రాలు అందుకొన్నారు. ఈ సందర్భంగా వారందరికీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ ఖాజామైనొద్దీన్ పార్టీకి వారు చేసిన సేవలు గుర్తు చేస్తూ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు వస్తుందని అన్నారు వారు ఇరువురికి శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ సందర్భంగా నూతనంగా నియమించబడ్డ వారందరికీ ఘనంగా శాలువాలతో సన్మానించారు.

## రంగనాయకుల స్వామి దేవస్థానం సన్నిధిలో భక్తి శ్రద్దలతో నీటి శుద్ధి చేసిన బిజెపి నాయకులు



**శ్రీ రంగాపూరం మేజర్ న్యూస్.** శ్రీ రంగాపురం మండల కేంద్రంలో ఉన్న రంగ నాయకుల స్వామి దేవస్థానం సన్నిధిలో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో నీటి శుద్ధి చేశారు. ఈనెల 22న రామజన్మభూమి అయోధ్య లో బాలరాముని ప్రాణప్రతిష్ట ప్రధాని మోడీ చేయనున్న సందర్భంగా ప్రతి దేవాలయాన్ని శుభ్రంచేసే పనిబీజేపీ వారు ఉన్నారు. శ్రీరంగాపురం మండలఅధ్యక్షుడు వెంకటస్వామి,పెబ్బేరు పట్టణ అధ్యక్షులు కంచ ఆంజనేయులు, వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము,అధ్యక్షుడు భగవంతు యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా బిజెపి అధ్యక్షులు రాజ వర్దన్ రెడ్డి. రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, శ్రీరంగాపురంలో రంగనాయకుల స్వామిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల స్వామి సన్నిధిలో నీళ్లతో శుద్ధి చేయడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షులు రాజ వర్దన్ రెడ్డి, రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు రవీందర్‌లు మాట్లాడుతూ గురువారం నుంచి మూడు రోజులు వరుసగా ప్రతి గ్రామంలో దేవస్థానంతోపాటు దేవస్థానం సన్నిధిలో గల ప్రదేశంలో శుభ్రం చేయాలని వారు పిలుపునిచ్చారు. భారతదేశంలో పాటు ప్రపంచ దేశాలు 500 సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న మనకల నెరవేరుతున్న సందర్భంగా అయోధ్యలో శ్రీరామ జన్మభూమి బాల రాముని ప్రాణ ప్రతిష్టఈనెల 22న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్ట సందర్భంగా ప్రజలు రామభక్తులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ప్రతి గ్రామంలో దేవస్థానాలను నీళ్ల శుద్ధి చేసి శుభ్రంగా ఉంచాలని వారన్నారు. ఈనెల 22వవరకు ప్రతి ఒక్కరు ఈ మహోత్సవమైన కార్యక్రమంలో భాగ్య స్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా అసెంబ్లీ కోకన్వీనర్ దాసోజు ప్రవీణ్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్, జిల్లా బిజెపి కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకట్రాం రెడ్డి , జిల్లా బిజెపి సెక్రెటరీ రామ్మోహన్, సీనియర్ నాయకులు ఓం ప్రకాష్ చారి, జగదీశ్వరయ్య, స్వామి, మండల ఉపాధ్యక్షులు దేవేందర్ నాయుడు, మండల కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మురళీధర్ ఆచారి, మండల ప్రధాన కార్యదర్శులు విష్ణు,నాగరాజ్ యాదవ్ సర్వేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వ సభ్య సమావేశంలో పిడిఎస్ బియ్యం గురించి రస బస : ముఖ్య అతిథిగా కాడ స్పెషల్ అఫీసర్ వెంకట్ రెడ్డి



**మద్దూరు మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అల్లిపూర్ గ్రామ సర్పంచ్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ మద్దూరు మండల కేంద్రం అనగానే అక్రమ బియ్యం కొనుగోలు కేంద్రానికి మారుపేరుగా చెప్పవచ్చాన్నరు ముఖ్యంగా ఇక్కడ ఓ బాడ వ్యాపారి అతడే కింది స్థాయి అధికారుల నుండి జిల్లా స్థాయి అధికారులు అతని కనుసన్నల్లో విధులు నిర్వహిస్తూ అతని అక్రమ వ్యాపారానికి సహకరిస్తున్నారాన్నరు మద్దూరు చుట్టూ పక్కల దామరగిద్ద మండలం తో పాటు ఎక్కడ చూసిన గత ప్రభుత్వ హయాంలో అక్రమంగా సపాందించుకున్న ఆస్తులు ఎన్నో ఉన్నాయి తక్షణమే అతడి అక్రమ బియ్యం వ్యాపారం బందు చేయాలని ఆయన డిమాండ్ చేశారు అంతేకాకుండా రేషన్ డీలర్లు కూడా వ్యక్తి చనిపోయిన కూడా అతనికి సంబంధించిన బియ్యాన్ని డీలర్లు అమ్ముకుంటున్నారని అయన ఆగ్రహం వ్యక్తం చేశారు ఎంపిపి విజయ లక్ష్మి ,జడ్పీటిసి రఘుపతి రెడ్డి ఎంపీడీఓ సుధాకర్ రెడ్డి తహశీల్దార్ జయరాములు పిఎసిస్ చైర్మన్ నర్సింహులు అయ గ్రామాల సర్పంచులు ,ఎంపిటిసిలు పాల్గొన్నారు

## కౌకుంట్లలో సూర్య డైరీ 2024 ఆవిష్కరణ



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో ప్రముఖ సామాజికవేత్త షేక్ అబ్దుల్ జాంగిర్ రాయల్ టౌన్షిప్ ఆఫీసులో సూర్య డైరీ ఆవిష్కరించడం జరిగింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన పెద్దలు సాంబశివుడు,గాండ్ల బాచి, కోడి సురేందర్, కుర్వ రవి, గొల్ల శాంతన్న, కుమ్మరి రాజు, మంగలి సుబ్రహ్మణ్యం, తాహెర్, జాంగిర్, సూర్య విలేకరి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక 2024 సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్సై



**మూసాపేట్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై కే శ్రీనివాసులు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో సూర్య దినపత్రిక 2024 సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ డిజిటల్ మీడియాలో సుదీర్ఘ దీర్ఘకాలం నుండి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించిన వార్తకథనాల విషయంలో చాలా వేగంగా ప్రజలకు వార్తలు అందిస్తున్న మీడియా రంగంలో సూర్య దినపత్రికకు ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, రైటర్ కృష్ణ, కానిస్టేబుల్ దశరథ నాయక్, రైటర్ గోపాల్, హొంగార్డ్ రఘు, సూర్య దినపత్రిక విలేఖరి జి రమేష్, 99ఛానల్ రిపోర్టర్ గణేష్ నాయుడు పాల్గొన్నారు.

## రామచంద్రారెడ్డి జ్ఞాపకార్థంగా పాఠశాల విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు, పంపిణీ



**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్:** తాటిపాముల ప్రాథమికోన్నత పాఠశాలలో దాడి కిష్టారెడ్డి వారి తండ్రి జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు, ఫ్రూట్ జ్యూస్, వాటర్ బాటిల్లను పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సత్యనారాయణ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాములు యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కురుమన్న, దాడి జయంతి, గ్రామస్థులు వెంకటయ్య, రాజు, శ్రీను, ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య, ఉపాధ్యాయులు శేఖర్ రెడ్డి, రేణుక, మాధవి లత, రాజు, రవి మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## పుట్టుచీర మహోత్సవంలో పాల్గొన్న మండల నాయకులు



**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** కౌకుంట్ల మండలానికి చెందిన సంతోష్ కూతురి పుట్టు చీర మహోత్సవ కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించిన కౌకుంట్ల మండల సామాజికవేత్త షేక్ అబ్దుల్ జాంగిర్, ఎంపిటిసి కిష్టన్న, కారోబార్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద సేవ పురస్కారానికి ఎంపికైన డాక్టర్ సంధ్య ముదిరాజ్

**- గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందించినందుకు సేవా పురస్కారానికి ఎంపిక**

**- బాలానగర్ మండల వాసి మహిళ వైద్యురాలికి అరుదైన గౌరవం**



**బాలానగర్ మేజర్‌న్యూస్ :** నవ భారతి నిర్మాణ ఫౌండేషన్ సంస్థ వివేకానంద సేవ పురస్కార 2024 కు బాలానగర్ మండలపరిధిలోనీ హేమాజీ పూర్ గ్రామానికి చెందిన డాక్టర్ సంధ్య ముదిరాజ్ ఎంపిక అయినట్లు గురువారం ఆమె ఓ ప్రకటనలో తెలిపారు, ఈనెల 19వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు అబిడ్స్‌లోని తెలంగాణ సరస్వతి పరిషత్ ఆడిటోరియంలో స్వామి వివేకానంద జయంతి ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ మరియు ఎమ్మెల్సీ డాక్టర్ బండ ప్రకాష్, తెలంగాణ శాసన మండలి సభ్యులు ఎమ్మెల్సీ శ్రీ బుగ్గారపు దయానంద్ తో పాటు ప్రముఖ సినీ హీరో మరియు మాజీ మంత్రి డాక్టర్ బాబు మోహన్ తదితరులు పాల్గొని ప్రసంగించి అవార్డును ప్రధానం చేస్తారనీ తెలిపారు. డాక్టర్ సంధ్యా ఐదు సంవత్సరాల వయసులోనే తన తల్లిదండ్రులను ఇద్దరిని కోల్పోయారు పేదరికంలో ఉండి కూడా చదువుపై ఆసక్తిలో డాక్టర్ కావాలని ఉద్దేశంతో బిడిఎస్ ప్రభుత్వ డెంటల్ కళాశాలలో ఫ్రీ సీట్ తెచ్చుకొని పూర్తి చేశారు. తర్వాత పీజీ ఎండీఎస్ ఓరల్ మెడిసిన్ మరియు రేడియాలజీ ఎంఎన్ఆర్ డెంటల్ వైద్య కళాశాలలో పూర్తిచేసి 2021లో తెలంగాణలోని పీజీ ఫలితాల్లో టాప్ 5వ ర్యాంక్ తెచ్చుకొని అందరి ప్రశంసలు అందుకున్నారు. ఉస్మానియా మెడికల్ మరియు డెంటల్ కళాశాలలో దంతా స్పెషలిస్ట్ గా ఎంతో సేవలు అందించి గ్రామీణ ప్రాంతం నుండి వచ్చే వారికి ఉచితంగా సలహాలు సూచనలు దంత సంరక్షణపై అవగాహన శిబిరాలు నిర్వహించి అందరి ప్రశంసలు అందుకున్నారు సంధ్య ముదిరాజ్ ప్రజలకు సేవా చేసే దృక్పథం తన భర్త శివలింగం ముదిరాజ్ గుర్తించి రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ప్రాతంలో ఎస్ ఎస్ డెంటల్ మరియు పాలి క్లినిక్ ఏర్పాటు చేశారు ప్రస్తుతం డా సంధ్య ముదిరాజ్ డెంటల్ డాక్టర్ ఓరల్ మెడిసిన్ మరియు మాక్సిలో ఫెషియల్ రేడియాలజీ స్పెసిలిస్టుగా ప్రైవేటు వైద్యురాలిగా ప్రజలకు వైద్య సేవలందిస్తున్నారు. డాక్టర్ సంధ్య ముదిరాజ్ సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని ఎంపిక చేసినట్టు శ్రీ హేమంత్ బత్తుల ప్రకటనలో తెలిపారు.

# నవోదయ ప్రవేశ పరీక్షను విజయవంతంగా నిర్వహించాలి



**బిజినపల్లి మేజర్ న్యూస్:** ఈనెల 20న జరగబోయే జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అత్యంత జాగ్రత్తగా, విజయవంతంగా నిర్వహించాల్సిందిగా నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ రాజశేఖర్ రావు సూచించారు. జవహర్ నవోదయ విద్యాలయాలలో ఆరవ తరగతి ప్రవేశానికి గాను ఈనెల 20వ తేదీన ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించబోయే ప్రవేశ పరీక్షకు సంబంధించి 26 పరీక్ష కేంద్రాల సూపరిండెంట్లు మరియు కేంద్ర పరిశీలనాధికారుల శిక్షణా శిబిరం గురువారం నాడు బిజినేపల్లిలోని ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడమైనది ప్రిన్సిపాల్ పి భాస్కర్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ శిక్షణ శిబిరంలో నవోదయ ప్రవేశ పరీక్ష ఇన్ చార్జి వి భాస్కరాచారి మాట్లాడుతూ నవోదయ పరీక్ష నిర్వహణలో సెంటర్ సూపరింటెండెంట్ ల, అబ్జర్వర్ల బాధ్యతలను వివరించారు. ప్రిన్సిపాల్ భాస్కర్ కుమార్ మాట్లాడుతూ నవోదయ పరీక్ష నిర్వహణలో సంబంధిత అధికారులు అత్యంత బాధ్యతగా ఉండి ప్రతి విషయంలోనూ జాగ్రత్త వహించాల్సిందిగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ కోరారు. ఉమ్మడి జిల్లాలోని కలెక్టర్లు, వివిధ విద్యాశాఖ అధికారుల సంయుక్త సహకారంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రవేశ పరీక్షను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. సంబంధిత పరీక్షా కేంద్రాల పర్యవేక్షణకు వివిధ జిల్లాల కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీ అధికారులను నియమించడం జరిగిందని , వివిధ జిల్లాల ఎస్పీల ఆదేశాలతో తగిన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షల నిర్వహణలో అధికారులు ఎలాంటి అలసత్వం ప్రదర్శించకూడదని పరీక్షను పారదర్శకంగా నిర్వహించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్ రావు మాట్లాడుతూ పరీక్ష నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లకు అవకాశం ఇవ్వకుండా అత్యంత జాగ్రత్తగా శ్రద్ధ వహించాలని అన్నారు. అనంతరం వివిధ కేంద్రాల సూపరింటెండెంట్‌లకు, అబ్జర్వర్లకు నాన్ కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ ను అందజేశారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు




**రేవల్లి మేజర్ న్యూస్ :** చెన్నారం గ్రామంలో గురువారం మల్లారెడ్డి యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు గ్రామంలో ఉన్న పరిసరాల పరిశుభ్రతపై, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం కల్పించారు, విద్యార్థులతో మాట్లాడుతూ టెన్త్ పూర్తయ్యాక ఆపై వచ్చే కోర్సులు పై అవగాహన కల్పిస్తూ, అలాగే గ్రామస్తులకు సుచి శుభ్రతపై అవగాహన కల్పించారు. గ్రామస్తులతో కలిసి చెన్నారం గ్రామ లోని వీధులు శుభ్రం చేసి పరిసరాల పరిశుభ్రతను ఎలా ఉంచుకోవాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రభుత్వ స్కూల్ ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో సూర్యదినపత్రిక 2024 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ఎల్లయ్య మరియు తాసిల్దార్ సిబ్బంది, సూర్య విలేకరి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వద్దండి



**అలంపూర్ మేజర్ న్యూస్:** అయిజ మున్సిపాలిటీ పరిధి లో చిన్న తాండ్రపాడు క్రాస్ రోడ్ దగ్గర అయిజ ఎస్ఐ నరేష్ కుమార్ వాహనాల తనకి నిర్వహించారు నంబర్ ప్లేట్ లేని వాహనాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు లేని డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తున్న వారిని తనిఖీ చేయడం జరిగింది. ఎస్ఐ నరేష్ కుమార్ మాట్లాడుతూ చిన్నపిల్లల చేతికి బైకులు ఇవ్వడం చాలా తప్పు అని అన్నారు జరగరాని ఏదైనా దుర్ఘటన జరిగితే అనవసరంగా రోడ్డు మీద వెళ్తున్న ప్రజలకు ప్రమాదమే అలాగే దుర్ఘటనలో డ్రైవింగ్ చేస్తున్న చిన్న పిల్లలకు ప్రమాదం జరిగిన వాళ్ల జీవితానికె నష్టమే అని అన్నారు

## కౌకుంట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉల్లి నరేష్ నియామకం



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** గురువారం జరిగిన పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి చేతుల మీదుగా కౌకుంట్ల మండలానికి చెందిన ఉల్లి నరేష్ కౌకుంట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా నియామక పత్రం ఇవ్వడం జరిగింది. నూతనంగా ఎన్నికైన సందర్భంగా టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కిషన్ రావు నరేశ్ ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలపారు.

## పంట వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలి



**లింగాల,మేజర్ న్యూస్:** పంట వివరాలను క్షేత్రస్థాయి సిబ్బంది పకడ్బందీగా నమోదు చేయాలని అచ్చంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామ శివారులోని వ్యవసాయ పొలాలను సందర్శించి యాసంగి పంటల వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించారు. పంట వివరాలను పకడ్బందీగా ఆన్లైన్లో నమోదు చేయాలని ఏఈఓలను సూచించారు. అనంతరం పలు సలహాలు సూచనలు చేశారు. క్షేత్రస్థాయి పర్యటనలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. పంటల సాగులో రైతులకు సలహాలు, సూచనలు చేసి పంటల దిగుబడి పెంచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మానస, రైతులు ఉన్నారు.

## సిడబ్ల్యూసి మెంబర్ వంశీ చందర్ రెడ్డిని కలిసిన సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ నాయకులు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** గురువారం జరిగిన పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో సిడబ్ల్యూసీ మెంబర్ చల్ల వంశీ చందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కౌకుంట్ల మండల సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ నాయకులు గౌని రాజశేఖర్ రెడ్డి.

# విద్యార్థులు సెల్ఫోన్ వినియోగం తగ్గించుకోవాలి

### - మక్తల్ యస్.ఐ2 ఆచారి





**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐ.పి.యస్ ఆదేశాల మేరకు మక్తల్ మండల పరిధిలోని జక్లేర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోలీస్ కళాబృందం వారు బాల కార్మిక వ్యవస్థ, సైబర్ నేరాలు, సెల్ఫోన్ అతిగా వినియోగించడం వల్ల ఏర్పడే అనార్థాలు, రోడ్డు భద్రతా నియమాలు, సమయపాలన, అమ్మాయిలు మహిళలపై వేధింపులు, లీడర్షిప్ లక్షణాలు, గోల్ సెట్టింగ్, చదువుపై శ్రద్ధ, రోడ్డు భద్రత నియమాలు, పౌరుల హక్కులు మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యస్ఐ2 ఆచారి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి క్రమశిక్షణతో బాగాచదువుకోవాలని చదువుతోపాటు వివిధ రకాల పుస్తకాలను చదవాలని నాలెడ్జ్ పెంచుకోవాలని బుక్స్ చదవడం వల్ల నాలెడ్జ్ పెరుగుతుందని తెలిపారు. అలాగే తల్లిదండ్రులను, పెద్దలను, గురువులను గౌరవించాలని మంచి సత్ప్రవర్తన కలిగి ఉండాలని తోటి విద్యార్థులతో స్నేహభావంగా మెలగాలని చిన్నతనం నుండి ఆటలపై శ్రద్ధ కనబరచాలని ఆటలు ఆడటం వల్ల శారీరక దారోఢ్యం, చురుకుదనం, తెలివితేటలు పెరుగుతాయని తెలిపారు. విద్యార్థులు ఇంటికెళ్లిన తర్వాత సెల్ ఫోన్ లతో ఎక్కువగా ఉపయోగిస్తున్నారని వాటివల్ల అనార్థాలు ఎక్కువ జరుగుతున్నాయని కావున సెల్ఫోన్లకి దూరంగా ఉండాలని తెలిపారు. మహిళలు, ఆడపిల్లలను ఎవరైనా లైంగికంగా మానసికంగా, శారీరకంగా వేధించిన, ర్యాగింగ్ చేసిన ధైర్యంగా పోలీసులకు తెలుపాలని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రస్తుతం సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని సైబర్ నేరాల పట్ల అప్రమోత్తంగా ఉండాలని సూచించారు. తోటి మిత్రులకు ఇరుగు పొరుగు వారికి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930, డయల్ 100 ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని సీట్ బెల్ట్ ధరించాలని, అధికస్పీడ్తో వాహనాలు నడిపించరాదని తమ తల్లిదండ్రులకు విద్యార్థులు తెలియపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, రుఖ్య నాయక్, కళ్యాణి, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలపై పోరాడాలి

### - బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు యుగేందర్ నాయుడు



**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లాలోని బీసీ ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేసేందుకు బీసీ ఉద్యోగుల సంఘం సిద్ధంగా ఉందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు యగేందర్ నాయుడు అన్నారు. తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశాన్ని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని టిఎన్జీవోస్ భవన్లో గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పని చేసే ప్రతి బీసీ ఉద్యోగి సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ప్రమోషన్లో రిజర్వేషన్ క్రిమీలేయర్ విధానం తీసివేసేందుకు కలిసికట్టుగా పోరాటం చేయాలన్నారు. అనంతరం మహిళా ఉద్యోగుల సంక్షేమం కొరకు నూతన మహిళా కన్వీనర్ గా జీవిత, కో -కన్వీనర్ గా వెంకటలక్ష్మి ని నియమించారు. సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కమిటీ సెక్రటరీ చంద్ర శేఖర్ జిల్లా అధ్యక్షుడిని రాష్ట్ర కార్యవర్గం లో వర్కింగ్ ప్రెసిడెంట్ గ నియమిస్తున్నట్లు ప్రకటించారు. జిల్లాలో, రాష్ట్ర కమిటీ లో వారి సేవలు కావాలని నిర్ణయం తీసుకున్నట్లు నియామక పత్రము ఇచ్చారు. సమావేశంలో బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు కృష్ణ కుమార్, కృష్ణ , బిక్షపతి , శేఖర్, భార్గవ్, జీవిత, వెంకటలక్ష్మి, నర్సింహా పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె : ఆల్ ట్రేడ్ యూనియన్స్ పిలుపు




**పాలమూరు మేజర్ న్యూస్ :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె చేపడుతున్నట్లు సిఐటియు, ఐఎఫ్టియు, ఐఎన్టీయూసీ నాయకులు ఎన్.కురుమూర్తి,దేవదానం, రాములు యాదవ్లు కోరారు. గురువారం సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన ఆల్ ట్రేడ్ యూనియన్స్, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ మతతత్వ విధానాలను తిప్పికొట్టేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యం కావాలన్నారు.ఫిబ్రవరి 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బందు జయప్రదం చేయాలని కోరారు. సమ్మెలో భాగంగా ఈనెల 26న జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ, ఆటో ర్యాలీ చేపడుతున్నామన్నారు. ఈనెల 30 నుంచి ఫిబ్రవరి 5 లోపు సదస్సులు, సమావేశాలు, జనరల్ బాడీలు నిర్వహించి కార్మికులు,రైతులను సమీకరించలన్నారు. ఈనెల 28 నుంచి యాజమాన్యాలకు సమ్మె నోటీసులు అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. నాయకులు చంద్రకాంత్ సాంబశివుడు పాల్గొన్నారు

# షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**మూసాపేట్ మేజర్ న్యూస్** మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో గురువారం నియోజకవర్గ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి షాదీ ముబారక్ కల్యాణ లక్ష్మి చెక్కులను తాసిల్దార్ బ్రహ్మంగౌడ్ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో కలసి తల్లిదండ్రులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శెట్టి శేఖర్, ఉప సర్పంచ్ తాజావద్దీన్, ఎన్ తిరుపతయ్య గౌడ్, మాజీ ఎంపీపీ బగ్గి కృష్ణయ్య, సీనియర్ నాయకుడు నారాయణ, జానంపేట మాజీ ఎంపీటీసీ కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు

## అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళను పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** హైదరాబాద్ లోని అపోలో ఆస్పత్రి లో కిడ్నీ వ్యాధి తో బాదపడతు చికిత్స పొందుతున్న మహిళలను గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరామర్శించారు. తన వద్ద పనిచేసే గోపాల్ భార్య యాదమ్మ కిడ్నీసమస్యతో ఇబ్బంది ఎదుర్కొంటుందని సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే తక్షణమే స్పందించి హైదరాబాద్ ఫిలింనగర్ లోని అపోలో ఆసుపత్రిలో చేర్పించారు. ఆమే కు మెరుగైన వైద్యం అందజేయాలని ఆస్పత్రి వైద్యులను కోరారు.ఆమే వైద్య చికిత్సకు అయ్యే ఖర్చు లు తాను భరిస్తానని ఎమ్మెల్యే బరోసా ఇచ్చారు. వైద్యులతో వ్యాధి సంబంధించిన కారణాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.ప్రత్యేక శ్రద్ధతో మెరుగైన వైద్యం అందించాలని ఆయన వైద్యులకు కోరారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తన కుటుంబానికి నేనున్నానంటూ భరోసా కల్పించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డికి బాధ్యత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలి : మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్



**తిమ్మాజిపేట, మేజర్ న్యూస్ :** ఎరువులు విత్తనాలు క్రిమిసంహారక మందుల అమ్మకాలకు సంబంధించిన రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని మండ ల వ్యవసాయ అధికారి కమల్ కుమార్ అన్నారు. మండలంలోని ఆవంచ గ్రామంలో ఉన్న జైరాఘవ ట్రేడర్స్ ఆగ్రో రైతు సేవ కేంద్రాలను వ్యవసాయ విస్తరణ అధికారి సాయిరాంతో కలిసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అమ్మకాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి ఆయాషాపుల యజమాను లకు పలు సూచనలు సలహాలు చేశారు. పిఓఎస్ మిషన్ ద్వారానే ఎరువుల అమ్మకాలు జరగాలని సూచించారు. ప్రతివారం షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని ఆయా షాపులలో నిలువ ఉన్న ఎరువుల వివరాలు రికార్డుల లోనూ ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ఎరువులు విత్తనాలు క్రిమిసంహారక మందులు రైతుకు అమ్మితే రషీద్ తప్పనిసరి అని అన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలుసలహాలుపాటిస్తూ అమ్మకాలు జరగాలన్నారు.

## కెవిపిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**పానగల్ (మేజర్ న్యూస్):** మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు కెవిపిఎస్ ఆధ్వర్యంలో ముద్రించిన 2024 క్యాలెండర్ ను గురువారం సంఘం జిల్లా అధ్యక్షుడు భగత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు, సామాజిక తత్వవేత్తలు మహనీయులు మనందరికీ మార్గదర్శకులని ఆ మహనీయుల స్ఫూర్తితో కెవిపిఎస్ పనిచేస్తుందాన్నారు, కెవిపిఎస్ నిర్వహిస్తున్న సామాజిక ఉద్యమాలు ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని ప్రతిఘటన శక్తిని పెంపొందిస్తున్నాయన్నారు, ఎస్సీ ఎస్టీ కమిషన్ కోసం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కోసం సంఘం పోరాటాలు నిర్వహించిందని అయన గుర్తు చేశారు, నేటికీ కొనసాగుతున్న కులవ్యక్ష, అంటరానితనం సామాజిక అని చివేతలను కెవిపిఎస్ వ్యతిరేకిస్తూ సామాజిక సమానత్వం కోసం పోరాటాలు కొనసాగిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లెపు నరసింహ, ఆది స్వామి, ఆది గోపీచంద్, వీరపాగ రామకృష్ణ, గద్వాల భాస్కర్, వలనమోని లక్ష్మణ్, మల్లెపు ఈశ్వరయ్య, వెంకటస్వామి, రాములు, దశరథం తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు ఎప్పుడిస్తారు..

## - ధాన్యం కొనుగోలు చేసి 40 రోజులైన అన్న దాతకు డబ్బులివ్వరా ..!?
## - యాసంగి వ్యవసాయ సాగుకు అవస్థలు పడుతున్న రైతులు
## - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పెద్ది రాజు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ధాన్యం కొనుగోలు చేసి 40రోజులు దాటిన అన్న దాతల అకౌంట్ ల్లో డబ్బులు జమ చేయడంలేదని జీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పెద్ది రాజు సంబంధిత అధికారులపై ఆయన మండిపడ్డారు. గురువారం వనపర్తి మండలం చిట్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వనపర్తి సింగిల్ విండోలో వద్ద కొనుగోలు డబ్బులకై 40 రోజులుగా ఎదురు చూస్తున్న రైతులు ఎదురు చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వనపర్తి సింగిల్ విండో చిట్యాల గ్రామంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో చిట్యాల గ్రామానికి చెందిన పలువురు రైతులు దాన్యం కాంటా అయ్యి 40 రోజులైనా అకౌంట్లో డబ్బులు జమగాకపోవడంతో తీవ్ర ఆందోళనలో చెందుతున్నారని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వానకాలానికి సంబంధించిన ధాన్యం కొనుగోలు చేయడానికి పెద్ద ఎత్తున ఐకెపి, సింగిల్ విండోల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి ధాన్యం కొనుగోలు చేసి వారం, పది రోజులలో రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయాల్సి ఉందన్నారు. కానీ, నేటికి డబ్బులు చేతికి అందకపోవడంతో యాసంగి పంట సాగు ఏలా చేయాలని అన్న దాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఆయన చెప్పారు. వనపర్తి జిల్లాలోని వనపర్తి సింగిల్ విండో ద్వారా చిట్యాల గ్రామంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రంలో గ్రామానికి చెందిన అనేక మంది రైతులు తమ ధాన్యాన్ని తూకం చేసి 40 రోజులు పైబడిన ఇప్పటికీ అకౌంట్లో డబ్బులు జమగాక సింగిల్ విండో, వ్యవసాయ శాఖ కార్యాలయాల చుట్టూ పట్టీలు చేత పట్టుకొని తిరుగుతున్నారని ఆయన చెప్పారు. రైతులు పడుతున్న అవస్థకు సింగిల్ విండో పాలకవర్గం లేదా వ్యవసాయ శాఖ ఎవరు బాధ్యులుగా ఉంటారో తెలియాల్సిన అవసరం ఉందన్నా రు. ధాన్య తూకం చేసి మిల్లుకు పంపించి నలభై రోజులైనా డబ్బులు రాక అవస్థ పడుతున్న రైతుల బాదలను అధికారులు అర్థం చేసుకోవాలన్నారు.వెంటనే సదరు రైతులకు డబ్బులు అకౌంట్లో జమ కాకపోతే బిజెపి వనపర్తి మండల కమిటీ రైతు సోదరులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని, జరగబోయే పరిణామాలకు వనపర్తి సింగిల్ విండో పాలకవర్గం బాధ్యత వహించాలన్నారు. లేనిపక్షంలో స్థానిక శాసనసభ్యులు మెగారెడ్డి, తెలంగాణ రాష్ట్ర సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి జరిగిన కాలయాపనకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకునే దాకా బిజెపి పార్టీ రైతులతో కలిసి పోరాటం చేస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షులు కాటమొని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ మండల క్రీడాకారులకు పథకాల పంట



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** ఈనెల 13 నుండి 16 వరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విజయవాడలో జరిగిన సౌత్ జోన్ జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలలో తెలంగాణ రాష్ట్ర జట్లలోనారాయణపేట జిల్లా, మక్తల్ కు చెందిన క్రీడాకారులు, క్రీడాకారిణులు పాల్గొని క్రీడా ప్రతిభను, క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి జూనియర్ షూటింగ్ బాల్ బాలుర విభాగంలో జి.జస్వంత్ గౌడ్ నేరడగం ఆర్.మోహన్ గుర్లపల్లి బంగారు పథకాలు సాధించినట్లు. అలాగే జూనియర్ బాలికల విభాగంలో రీతు రాజ్ పురోహిత్ మక్తల్, యం.శివమ్మ ఊట్కూర్ వెండి పతకాలు సాధించినట్లు, సీనియర్ మహిళా విభాగంలో ఆర్. స్వప్న గుర్లపల్లి కాంస్య పథకం సాధించినట్లు ,పురుషుల విభాగంలో తిలక్ సింగ్ రాజ్ పురోహిత్ మక్తల్ వెండి పథకము సాధించినట్లు రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు విశ్రాంత పిఈటి బి.గోపాలం గురువారము విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా బి.గోపాలం సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, మక్తల్ షూటింగ్ బాల్ క్రీడాకారులు, క్రీడాకారిణులు జాతీయస్థాయిలో బంగారు, వెండి, కాశ్య పథకాలు సాధించి, సౌత్ జోన్ జాతీయస్థాయిలో తెలంగాణ రాష్ట్రం షూటింగ్ బాల్ క్రీడలలో ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించుటకు మన క్రీడాకారులు కృషి చేసినట్లు బి.గోపాలం తెలిపారు. జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడలలో పథకాలు సాధించిన ఆర్ .స్వప్న, తిలక్ సింగ్ రాజ్ పురోహిత్ ,ఆర్. మోహన్, జి. జస్వంత్ గౌడ్, ఎం .శివమ్మ, రీతు రాజ్ పురోహిత్ లను, అందుకు కృషి చేసిన కోచ్ ఎస్. రమేష్ కుమారును మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, జిల్లా అధ్యక్షుడు తాన్ సింగ్, జిల్లా డివైస్ ఓ వెంకటేష్ శెట్టి, సత్య ఆంజనేయులు, బి. రూప, ఎస్.రమేష్ కుమార్, సి.అమ్రేష్, బి. దామోదర్ క్రీడాకారులను అభినందించారు.

# ప్రపంచంలో అతి పెద్ద పండుగ జనవరి 22 న జరుగబోతుంది

## - బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి





**అలంపూర్ మేజర్ న్యూస్:** ఈ నెల 22 న అయోధ్య రామ మందిరంలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా దేశవ్యాప్తంగా ఆలయాలను శుద్ధి చేయాలని, విగ్రహ ప్రతిష్ట జరిగేవరకు నిత్య నైవేద్యం పూజలు భజనలు జరగాలని ప్రధానమంత్రి మోడీ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఈ రోజు ఆలంపూర్ శ్రీ జోగుళాంబ దేవాలయంలో పరిసరాల శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ 500 ఏండ్లకు పైగా భారతదేశంతో పాటుగా ప్రపంచ వ్యాప్తంగా కుల, మతాలకు అతీతంగా శ్రీరామ మందిర నిర్మాణం కోసం ఎదురుచూస్తున్నారు. ఎన్నో సవాళ్ళను అధిగమించి, ఎటువంటి ఆటంకాలు లేకుండా అయోధ్య మహానగరంలో భవ్య రామ మందిరం నిర్మాణం పూర్తి చేసుకుని, ఈ నెల 22న బలరాముడు కొలువుదీరాబోతున్నాడన్నారు. ఆ రోజున ప్రపంచం అంతటా పెద్ద పండుగ చేసుకొంటోందని, దేశంలో రామరాజ్యం సుస్థిరమవ్వబోతుందని హర్షం వ్యక్తంచేశారు. అయోధ్యలో భవ్యమైన రామమందిర నిర్మాణం జరిపి విగ్రహ ప్రతిష్టాపనను జరిగే రోజున దేశంలోని ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి రాముని అక్షింతలు చేరవేయడం జరిగిందని ఈ నెల 22న ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరు తమ ఇంట్లో ఐదు దీపాలు వెలిగించి తమ రామభక్తుని చాటుకోవాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి %ణఖ% స్నిగ్ధరెడ్డి, గద్వాల అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు , %ఎఙఎ% రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి రాజశేఖర్ శర్మ, మండల పట్టణ అధ్యక్షులు, నాగ మద్దిలేటి, జగన్మోహన్ రెడ్డి పిడుగు వెంకటేష్ సంజీవరెడ్డి, నరసింహులు, పాలాయి రాముడు, నాయకులు నాగమల్లయ్య, వినీత్ కుమార్ రంగస్వామి, అనిల్ పాండు రెడ్డి, కృష్ణంరాజు, రామిరెడ్డి సాయి, రఘు గౌడు, విష్ణు, ప్రదీప్ స్వామి, షరీఫ్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన విపిఎల్-10



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో వెంకటాపూర్ ప్రైమరీ లీగ్ 10 విజయవంతంగా కొనసాగింది. ఈ నెల 12 తేదీన మొదలైన విపిల్ 10 18వ తేదీన ముగిసింది. ఇట్టి పిపిఎల్ 10 లో మొదటి విజేతగా మురళి నాయుడు యొక్క టీం కీర్తి రైడర్స్ నిలిచింది. కీర్తి రైడర్స్ కెప్టెన్ సురేష్ ప్రాతినిధ్యం వహించాడు. రెండవ బహుమతి విష్ణు యొక్క టీం అన్విత్ రైడర్స్ రన్నర్ ఆఫ్ గా నిలిచింది. ఈ టీంకు కెప్టెన్ గా శ్రీకాంత్ ప్రాతినిధ్యం వహించాడు. వెంకటాపూర్ యూత్ మాట్లాడుతూ విపిఎల్ 10 కి సహకరించిన ప్రతి ఒక్కరికి యూత్ ఎప్పుడు సపోర్ట్ గా ఉంటుందని అన్నారు. మొదటి బహుమతి 20 వేల దాత వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డికి మరియు రెండవ బహుమతి 15వేల దాత మాజీ సర్పంచ్ కీ"శే శశిభూషణం కుమారుడు ప్రసన్నకుమార్ కి మరియు విపిఎల్ కి సహకరించిన గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు రాములు యాదవ్ చేతుల మీదుగా మొదటి బహుమతిని అందజేయడం జరిగింది. రెండో బహుమతిని కాంగ్రెస్ కార్యకర్తల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాములు యాదవ్, జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షుడు బలరాం నాయక్, వెంకటాపూర్ గ్రామ అధ్యక్షుడు వెంకటస్వామి, గ్రామ ఎస్టి సెల్ అధ్యక్షుడు రాఘవేందర్, నాగసానిపల్లి గ్రామ యూత్ అధ్యక్షుడు ఆనంద్ నాయుడు ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయాలి ధర్నా



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ మండల కేంద్రంలో 167 వ జాతీయ రహదారిపైశాశ్వతఆధార్ సెంటర్లు మక్తల్ మండల కేంద్రంలోని కేటాయించాల ని మక్తల్ మండలవివిధ గ్రామాల ప్రజలు ధర్నా నిర్వహించారు గత సంవత్సరం నుండి మక్తల్‌లో ఆధార్ సెంటర్లు లేక ప్రజలు జిల్లా కేంద్రానికి పోవాల్సి వస్తుం దని చాలా ఇబ్బందులకు గురవుతున్నామని వెంటనే మక్తల్ కు శాశ్వత ఆధార్ సెంటర్లు నియమించాలని ప్రజలు కోరారు గత పోయిన వారం తాత్కాలిక పద్ధతిలో కలెక్టర్ చొరవతో నాలుగు రోజులు ఆధార్ సెంటర్లు నడి పించడం జరిగిందని ఇప్పుడు ఆ ఆధార్ సెంటర్లు బందు చేయడం జరిగింది అని తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా మక్తల్ మండల కేంద్రానికి సరిపడా ఆధార్ సెంటర్లను నియమించాలని వివిధ గ్రామాల ప్రజలు కోరారు. నియమించలేని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని వివిధ గ్రామాల ప్రజలు అన్నారు

## సూర్య దినపత్రిక క్యాలెండరును ఆవిష్కరించిన కాడా కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధి అధికారి వెంకట్ రెడ్డి



**మద్దూరు మేజర్ న్యూస్:** మద్దూరు మండల కేంద్రంలోని గురువారము రోజు ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కొడంగల్ నియోజకవర్గ కాడ ఇన్చార్జ్ వెంకట్ రెడ్డి. 2024 నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పేరు ప్రఖ్యాతలు సంపాదించిన మీడియా రంగంలో సూర్య దినపత్రిక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోజెడ్పిటిసి రఘుపతి రెడ్డి, ఎంపీపీ విజయలక్ష్మి పీఎసిస్ చైర్మన్ నర్సింలు మద్దూరు తాసిల్దార్ జయరాములు, కొత్తపల్లి తాసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి అల్లిపూర్ సర్పంచ్ రమేష్ రెడ్డి నిడ్జింత మాజీ సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఇబ్రహీం సాక్షి విలేకరీ అంజయ్య మన తెలంగాణ రిపోర్టర్ విజయ్ కుమార్ మీడియా మిత్రులు సాయిలు సూర్య దినపత్రిక విలేఖరి, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తే కోరడ రులపిస్తాం

## - అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత - అల్లంపూర్ ఎస్సై ఎం రమేష్



**అలంపూర్ మేజర్ న్యూస్:** తుంగభద్రా నది నుండి ఎవరైనా అక్రమ దారులు ఇసుకను అక్రమంగా తరలిస్తే వారిపై కోరడ రులపిస్తామని అల్లంపూర్ ఎస్సై ఎం రమేష్ అన్నారు. గురువారం రోజు అల్లంపూర్ మండలం సింగవరం గ్రామ పక్కన ఉన్న తుంగభద్రా నదిలో రాయలసీమకు చెందిన రెండు ట్రాక్టర్లు అక్రమంగా తీసుకొని తరలిస్తుండగా రెండు ట్రాక్టర్లు పట్టుకోవడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం సింగవరం 2 గ్రామం పక్కన ఉన్న తుంగభద్ర నదిలో గత కొన్ని రోజులుగా పూడూరు గ్రామానికి చెందిన కొంతమంది ఇసుక మాఫియా అధికారుల కన్నుగప్పి రాత్రి సమయంలో ఎవరికి తెలియకుండా తీసుకొని తరలించుకొని పోతున్నారని అందిన సమాచారం మేరకు అక్రమంగా ఇసుక మాఫియా పైనిగా ఉంచడం జరిగిందని అన్నారు. తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన తుంగభద్రా నదిలో పూడూరు గ్రామానికి చెందిన రాజు మరో వ్యక్తి ఇద్దరు ట్రాక్టర్లు నది నుండి అక్రమంగా తీసుకొని వెళుతున్నారని సమాచారం మేరకు ట్రాక్టర్ల పై నిఘ ఉంచి గురువారం పట్టుకోవడం జరిగిందని ఎస్సై రమేష్ తెలిపారు రాజు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని మరో వ్యక్తి పరారు అయ్యారని రెండు ట్రాక్టర్లను అల్లంపూర్ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి ఇద్దరు వ్యక్తులు ట్రాక్టర్ల పై కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్సై రమేష్ తెలిపారు. ఎవరైనా అక్రమంగా అధికారులకు తెలియకుండా అనుమతులు లేకుండా ఇసుకను తరలించకపోతే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అక్రమంగా ఇసుకను తీసుకుపోయే వ్యక్తులపైన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని ఎస్సై అన్నారు. అక్రమంగా తుంగభద్రా నది నుండి ఇసుక తరలించకపోయే మాఫియా పై కోరడ రులపించి ఉక్కు పాదం మోపుతామని తెలిపారు.

# కార్మికుల 9 నెలల వేతనాలు చెల్లించాలి

## - ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న




**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** ఏఐటియుసి అనుబంధ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు మండల, తహసిల్దార్ కార్యాలయాల అధికారులకు వినతిపత్రలతో పాటు స్థానిక ఎమ్మెల్యేలకు మెమోరాండం సమర్పించాలన్న పిలుపుమేరకు ఏఐటియుసి నారాయణపేట జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం నాడు మఖ్తల్ మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికుల గత తొమ్మిది నెలల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఏఐటియుసి నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా కొండన్న మాట్లాడుతూ... తెలంగాణ వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులు గత 35 - 40 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో కట్టు బానిసల్లాగ వెట్టి చాకిరీని చేస్తూ శ్రమదోపిడీకి గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గతంలోని కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల శ్రమను దోచుకున్నదని, అక్షయపాత్రను పెట్టి కార్మికుల ఉపాధిని దెబ్బతీసేందుకు కుట్రలు కూడా చేసిందని. ఏఐటియుసి రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేసి కేసిఆర్ ప్రభుత్వ కుట్రని బట్ట బయలు చేయడంతో పాటు కేసిఆర్ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక తప్పుడు నిర్ణయాన్ని ఏఐటీయుసితిప్పి కొట్టిందని ఆయన వివరించారు. ఏఐటీయూసీ పోరాట ఫలితంగా 2022 వ సంవత్సరంలో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల గౌరవ వేతనం వెయ్యి రూపాయలు నుంచి మూడు వేల రూపాయలకు పెంచుతూ జీఓను విడుదల చేసిందని అని కొండన్న అన్నారు. ఏఐటియుసి పోరాట ఫలితంగా విడుదల చేసిన ఆ జీఓని కూడా అమలు చేయకుండానే రోజుకు 33 రూపాయల నెలకు వెయ్యి రూపాయల అతి తక్కువ వేతనంతో కార్మికులతో వెట్టిచాకిరీ చేయించుకున్నదని ఆయన ఆరోపించారు. గౌరవ వేతనం పేరిట వెయ్యి రూపాయలిచ్చి కార్మికులతో పాటూ చట్టాలను కూడా అగౌరవ పర్చిందని ఆయన దుయ్యబట్టారు. విద్యార్థులకు అందించే ఆహార మెనూ చార్జీలను కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే 2013 వ సంవత్సరంలోనే పెంచారని కొండన్న అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ఎన్నికలకు ముందు పదివేల రూపాయల గౌరవ వేతనం హామీ ఇచ్చిందని ఆ హామీని వేగాంతం అమలు చేయాలని రాజ్యాంగబద్ధ కార్మిక చట్టాలను అమలు చేయాలని కొండన్న రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ తో పాటు మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ఏఐటియుసి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్చార్జి మంత్రిని కలిసిన మాజీ ఎమ్మెల్యే సంపత్





**అల్లంపూర్ మేజర్ న్యూస్:** హైదరాబాద్లోని సచివాలయంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహను అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి అల్లంపూర్ సమస్యలపై విన్నవించారు. అల్లంపూర్ నియోజకవర్గం లోని పలు అభివృద్ధి పనులపై ఆయనతో చర్చించారు జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి గ్రామ నూతన గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవానికి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రిని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రవల్లి సర్పంచ్ జోగుల రవి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంజి తదితరులు ఉన్నారు.

***రవాణా శాఖ మంత్రిని కలిసిన మాజీ ఎమ్మెల్యే..*** తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను గురువారం రోజు హైదరాబాదులోని సచివాలయంలో అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలకు బస్సు సౌకర్యాలు లేవని వెంటనే గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడిచే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రిని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కోరారు. రాజోలి మండలం చిన్నదాన్వాడ వరకు అల్లంపూర్ మండలం భీమవరం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ త్వరలోనే రవాణా సౌకర్యం కల్పిస్తామని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కు హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే వెంటా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పెరవల్లి సర్పంచ్ జోగుల రవి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంజి తదితరులు ఉన్నారు.

# మద్దూర్‌లో సర్వసభ్య సమావేశం బిల్లులు రాలేదని మొరపెట్టుకున్న సర్పంచులు

**- విద్య, వైద్యం, త్రాగునీరు, విద్యుత్ మీద ప్రత్యేక చొరవ తీసుకోవాలని అధికారులకు సూచించిన కాడ అభివృద్ధి స్పెషల్ అధికారి వెంకట్ రెడ్డి**





**మద్దూరు మేజర్‌న్యూస్:** మద్దూరు మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ప్రత్యేక వేదికగా ఉమ్మడి మద్దూరు మండల అభివృద్ధికై కొనసాగింది. ఈ సమావేశానికి ముఖ్య అథితులుగా కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ ఇంచార్జ్ అధికారి (కడా) కుంచాల వెంకట్ రెడ్డి హాజరయ్యారు. గురువారం రోజు జరిగిన మండల పరిషత్ సమావేశంలో ప్రత్యేకంగా ఉమ్మడి మద్దూరు మండల అభివృద్ధిపై ప్రజా ప్రతినిధులకు మరియు అధికారుల ప్రత్యేక చర్చ జరిగింది.కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ ఇంచార్జి కుంచాల వెంక రెడ్డి మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గంలో మండల పరిధిలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందడానికి గ్రామ స్థాయి అధికారులు నుండి తాలూకా స్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరు ఆయా శాఖల వారీగా విధులు నిర్వహించాలని తెలిపారు. మద్దూరు మండల కేంద్రంలో అక్రమ దందాలు మద్దూరు మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా రకరకాల అక్రమ దందాలు కొనసాగుతున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పిఎసిఎస్ చైర్మన్, నర్సింలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ ప్రాంతంలో ముఖ్యంగా రైతులు పండించిన పంటలను మండల కేంద్రంలో ఏర్పాటు చేయబడ్డ ట్రేడర్స్ లో అక్రమంగా దోచుకుంటున్నారని తెలిపారు.రైతుల నుండి దళారులు క్వింటాల్కు 2 కిలోల సూట్,6 రూపాయల కమిషన్, ఒక్కొక్క ట్రేడర్స్‌లో ఒక్కొక్క రేటు నిర్ణయించడం, వారికి నచ్చినట్లు ధరతో పత్తి మరియు కందులు,వరి వంటి ధాన్యాలను కొనుగోలు చేసి రైతులను మోసగిస్తున్నారని సూచించారు. అల్లిపూర్ సర్పంచ్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేకంగా ఈ మండలంలో ప్రభుత్వం అందించే ఉచిత రేషన్ బియ్యం ప్రజలకు 10 రూపాయల తో రేషన్ డీలర్ ద్వారా కొనుగోలు చేయబడి రైస్ మిల్లర్లకు అందజేయబడుతున్నాయని, ఈ రైస్ మిల్లర్లు రీసైకిల్ ద్వారా మళ్లీ ప్రజలకు 39 రూపాయలకు అమ్ముతున్నాట్టు ఆరోపణలు తలెత్తుతున్నాయని తెలిపారు. సర్పంచులగోస ఐదు సంవత్సరాలు మమ్మల్ని పట్టించుకునే నాథుడు లేకపాయే నారాయణపేట జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు వీరారెడ్డి మాట్లాడుతూ 2019 నుంచి ఒక 9 నెలల పాటు మాకు చెక్ పవర్ ఇవ్వలేదని అదేవిధంగా ఒక్కొక్క సర్పంచ్ కు 20 నుంచి 30 లక్షల బిల్లులు రావాలని గత ప్రభుత్వం మీద నిప్పులు కురిపించారు, అదేవిధంగా ఆయన మాట్లాడుతూ గతప్రభుత్వంలో చాలానష్టపోయాము సర్పంచుల పదవి కాలము ఆరు నెలల పాటు పొడిగించాలని కాడ ఇన్చార్జ్ వెంకట్ రెడ్డిని కోరారు.

**ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురయ్యాయి..** మద్దూరు మండల కేంద్రంలో ప్రభుత్వా ఆసుపత్రి కోసం నియమించబడ్డ భూమి కొందరు వ్యాపార పరంగా అభివృద్ధి చెందడానికి కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని బిఆర్ఎస్ ఎంపీటీసీ వెంకటయ్య (కడా) ప్రత్యేక అధికారికి తెలుపగా, మద్దూరు బిఆర్ఎస్ సర్పంచ్ అరుణ జోక్యం చేసుకొని మీ దగ్గర ఏవైనా పత్రాలు ఉంటే ఇవ్వాలి కానీ ఆర్గమేంట్ చేయొద్దు అని ఎంపీటీసి వెంకటయ్యకు తెలుపగా, కాడ ఇన్చార్జ్ వెంకట్ రెడ్డి వారిని మందలించి, మీరు భూమికి సంబంధించిన పత్రాలు ఇస్తే ఉన్నత అధికారులకు పంపిస్తామని, వెంకటయ్యకు కాడా వెంకటరెడ్డి సూచించారు, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింలు మాట్లాడుతూ సర్వే నంబర్ 222 లో మండల పరిషత్ మరియు తహశీల్దార్ కార్యాలయనికి 5 ఎకరాల భూమి కేటాయించగా ప్రస్తుతం అది మూడున్నర ఎకరాలు మాత్రమే ఉందని ఇది కూడా కొందరు కబ్జా చేయడం జరిగిందని సూచించారు. నీటిపారుదల శాఖ కుంటుపడింది నిడ్జింత మాజీ సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నీటిపారుదల శాఖ ఏఈలు గత నాలుగు సంవత్సరాల నుంచి లేరని, నీటిపారుదల శాఖ కుంటుపడిందని, ఎస్సీ కార్యాలయం మక్తల్ లో ఉందని, ఈఈ కార్యాలయం కొడంగల్ లో ఉందని, డివిజన్ కార్యాలయం కోస్గి లో ఉందని, ఈ మూడు కార్యాలయాలన్ని కొడంగల్ నియోజకవర్గాల్లో ,లేదా మద్దూరు లో ఉంచాలని, ఏఈలను నియమించాలని కాడా ఇంచార్జ్ వెంకటరెడ్డికి, తెలియజేశారు, ఈ ప్రాంత అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం కొడంగల్ నియోజకవర్గంలో వివిధ మండలాల్లోని ప్రతి గ్రామం అభివృద్ధి ముఖ్యమంత్రి గారి లక్ష్యంగా కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ (కడా) జీవోను ప్రత్యేకంగా తేవడం జరిగిందని కావున గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు అభివృద్ధి చెందే విధంగా ప్రత్యేకంగా అధికారులను నియమించడం జరిగిందని కావున ఆయా శాఖల అధికారులు అందుబాటులో ఉండి ఏ ఏ ప్రాంతానికి ఎలాంటి అవసరాలు ఉన్నాయని తమ దృష్టికి తేవాలని కాడ ఇంచార్జ్ వెంకట్ రెడ్డి అన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతాల్లో ఎలాంటి అక్రమాలకు అవకాశం ఇవ్వవద్దని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రఘుపతి రెడ్డి, ఎంపీపీ విజయలక్ష్మి, మద్దూరు కొత్తపల్లి తహశీల్దారులు జయరాములు, అనిల్, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఎంపీపీ విజయలక్ష్మి, జెడ్పిటిసి రఘుపతి రెడ్డి వివిధ గ్రామాల ఎంపీటీసీలు ,సర్పంచులు అయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మేలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** రైతులు వరి నాట్లు వేసిన 15 రోజులు తర్వాత పంట పోలలో వరి ఎండిపోయి , రంగు మారిపోయిన లక్షణాలు కనిపించిన్నట్లయితే అది పంటపై సల్ఫైడ్ ప్రభావం చూపుతుందని మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ సూచించారు. కాబట్టి రైతులు అప్రమత్తమై వెంటనే వరి పంటలో ఉన్న నీటిని మొత్తం తొలగించి ఎకరాకు 20 కిలోల యూరియా,4 కిలోల ఫేర్టేరా గుళికలు దాంతో పాటు 30 గ్రాముల కార్బండిజంప్లస్, మాంకోజెబ్ (స్ప్రింట్) మందులను కలుపుకొని పంట పొలాల్లో చల్లుకోని నీటిని పెట్టుకోవడం వలన రైతులకు మేలు జరుగుతు వరిపంట శక్తివంతంగా, బలంగా,ఎప్పుగాపెరుగుతుందని వ్యవసాయఅధికారి తెలిపారు.

## సూర్య దినపత్రిక 2024 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని పొలైట్ మాడల్ స్కూల్ ఆధ్వర్యంలో సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠకుల అభిమానులతో 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. అదేవిధంగా పోలైట్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ డిజిటల్ మీడియాలో సుదీర్ఘ దీర్ఘకాలం నుండి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించిన వార్తా కథనాల విషయాలలో చాలా వేగంగా ప్రజలకు వార్తలు అందిస్తున్న మీడియా రంగంలో సూర్య దినపత్రిక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవికుమార్ గౌడ్ వైస్ ప్రిన్సిపాల్ కథలయ్యా యాదవ్, శీను, ఆనంద్, సూర్య దినపత్రిక విలేఖరి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి





**దామరగిద్ద మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి తెదేపా నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఉమ్మడి పాలమూరు జిల్లా టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షుడు రాములు యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలలకే అధికారము చేపట్టి ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి తెలంగాణకు రెండవ స్వాతంత్రం ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ రెండు రూపాయల కిలో బియ్యం జనతా వస్త్రాలు ఇచ్చి ప్రజలను ఆదుకోవడం జరిగిందన్నరు బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారము వచ్చిందంటే తెలుగుదేశ%శీ%పార్టీ గొప్ప తనమన్నరు దామరగిద్ద ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాములు యాదవ్ టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షుడు మండల పార్టీ అధ్యక్షుడు తిమ్మారెడ్డి ఉపాధ్యక్షుడు వీరన్న గౌడ్ నరసప్ప రాజప్ప మొగులప్ప రంగయ్య మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు







**నవాబ్ పేట మేజర్ న్యూస్:** నవాబ్ పేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా టీడీపీ నేతలు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు మల్లేష్ సత్యనారాయణ నర్సింహులు స్వామి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

**అలంపూర్ మేజర్ న్యూస్:**ఐజ మండల తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యం లో %చీ=% గారి 28 వ వర్ధంతి కార్య కర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని మాట్లాడారు ఆయన తెలుగు దేశం పార్టీ స్థాపించి పేద ప్రజల కోసం పాటు పాటుపడిన మహానుభావుడు అని కొనియాడారు ఇ ట్టీ కార్యక్రమం లో టీడీపి సుధాకర్ గౌడ్ ఎన్టీఆర్ శ్రీధర్. కడ్లే శివరాజ్ కందక్టర్ వెంకటేష్. భీమన్న వీరన్న గౌడ్. %உ%. రాముడు .%అ%. కృష్ణారెడ్డి .%ఎ%. నాగన్న. వెంకట్ నాయుడు.%ఎ%. వెంకటేష్ లాయర్. మరియు %చీ=% అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

**బిజినపల్లి మేజర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు సేవలు తెలుగు రాష్ట్రాలు మరువలేనివని తెలుగు యువత మండల అధ్యక్షులు కటిక సుల్తాన్ జి కొనిఆడారు గురువారం ఎన్‌టి రామారావు 28వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని కొని ఆడారు పేదల అభ్యున్నతికి పాటుపడిన ఎన్.టి.రామారావు ఎందరో రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయంగా నిలబడ్డారని అంతటి గొప్ప వ్యక్తిని ఎప్పటికీ స్మరించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ రాములు వనపర్తి మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్ రాజేష్ గౌడ్ జాలం సత్యం యాదవ్ తదితరులున్నారు

# వృద్ధ కళాకారులు ఈనెల 31వరకు తమ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలి

## - డీపీఆర్ఓ సీతారాం

**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** సాంస్కృతిక శాఖ ద్వారా వృద్ధ కళాకారుల పెన్షన్ పొందుతున్న కళాకారులు జనవరి 31వలోపు తమ లైఫ్ సర్టిఫికెట్ (జీవించి ఉన్నట్లు ధృవీకరణ పత్రం) జిల్లా పౌర సంబంధాల అధికారి వనపర్తి కార్యాలయంలో ఇవ్వాల్సిందిగా జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం జనవరి మాసం లో ఇవ్వాల్సిన లైఫ్ సర్టిఫికెట్ ను కొంత మంది వృద్ధ కళాకారులు మాత్రమే ఇప్పటి వరకు ఇవ్వడం జరిగిందని, ఇంకా మిగిలిన వాళ్ళు జనవరి 31 లోపు అందజేయవలసిందిగా ఆయన తెలిపారు. లైఫ్ సర్టిఫికెట్ కొరకు వృద్ధ కళాకారులు తమ ఆధార్ కార్డు తీసుకొని నేరుగా జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి వచ్చిన అక్కడే కళాకారుని చూసి జిల్లా పౌర సంబంధాల అధికారి స్వయంగా లైఫ్ సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. లైఫ్ సర్టిఫికెట్ ఆధారంగా మాత్రమే ప్రతి నెల పెన్షన్ వారి ఖాతాలో జమచేయడం జరుగుతుంది కాబట్టి సంవత్సరానికి ఒకసారి ఇచ్చే లైఫ్ సర్టిఫికెట్ డి.పి.ఆర్.ఓ కార్యాలయంలో ఇవ్వాల్సిందిగా ఆయన కోరారు.

# నేడు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పర్యటన

## -కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్రయ్య



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి నేడు కొల్లూరు ముఖద్వారం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరవుతారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య పార్టీ ప్రజాప్రతినిధులు అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. వీరితోపాటు షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి తదితరులు పాల్గొననున్నారని కొల్లూరు గ్రామంలో శివాలయం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు అని అన్నారు

# జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలి - కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని, జిల్లా అధికారుల సమన్వయం తో పని చేసి జిల్లా ను అభివృద్ధి పథం లో ఉండేలా చూడాలని కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. గురువారం ఐడిఓసి కాన్ఫరెన్సు హాలు నందు వివిధ శాఖల జిల్లా అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు అందుబాటులో ఉండి పనులు పురోగతి లో ఉండేలా చూడాలన్నారు. ఆయా శాఖల వారిగా జిల్లా అధికారులు వారు శాఖ తరపున చేయాల్సిన పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు తమ శాఖల పరిధిలోని పెండింగ్ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ అదికారులకు ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ,ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు కోరారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్ , అన్ని శాఖల జిల్లా అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# సిడబ్ల్యూసి మెంబర్ వంశీ చందర్ రెడ్డిని కలిసిన ఎన్ఎస్‌యుఐ దేవరకద్ర మండల్ ప్రెసిడెంట్



**దేవరకద్ర (కౌకుంట్ల) మేజర్‌న్యూస్:** గురువారం జరిగిన పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో సిడబ్ల్యూసీ మెంబర్ చల్ల వంశీ చందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్ ఎస్ యు ఐ దేవరకద్ర మండల ప్రెసిడెంట్ అక్షయ రెడ్డి.

# ఈ రైతులు గోడు అధికారులు పట్టించుకోరా...

## - రాష్ట్ర స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్న రైతులు



**నవాబ్ పేట మేజర్ న్యూస్.** నవాబ్ పేట మండలం పరిధిలోని చౌదూర్ గ్రామ సమీపంలో ఏర్పాటు చేసే క్రషర్ మిషన్ ద్వారా చుట్టూ ఉండే రైతులకు జీవరాశులకు వారు పండించే పంటలకు హానీ కలుగుతుంది అని రాష్ట్ర పర్యావరణ కాలుష్యము నియంత్రణ అధికారులు, జిల్లా కలెక్టర్ రవి నాయక్ కు సంబంధించిన చుట్టుపక్కల రైతులు ప్రజలు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని మీడియా ద్వారా వారి గోడును చెప్పుకున్నారు.క్రషర్ మిషన్ ఏర్పాటు చేసే భూమి దగ్గరలో వెళ్లి జరిగే పనులు ఆపాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మల్లేష్ కోట ఆంజనేయులు శ్రీనివాస్ భీమయ్య నర్సింహులు సాయిలు జంగమ్మ శంకరయ్య సుదర్శన్ రాములు రామస్వామి నరెందర్ కుమార్ జిలానీ అమరేష్ పురుషోత్తం గోపాల్ రామకృష్ణ నక్క ఆంజనేయులు జహంగీర్ రైతులు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# ఆలయాన్ని శుద్ధి చేసిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే.అరుణ





**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా అన్ని దేవాలయాల పరిసర ప్రాంతాల్లో నిర్వహిస్తున్న స్వచత అభినయం కార్యక్రమంలో బాగంగా గురువారం మక్తల్ పట్టణంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే. అరుణ దేవాలయంలోని పరిసర ప్రాంతాలను శుద్ధి చేసి శుభ్రంచేశారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ... అయోధ్య మందిర నిర్మాణం హిందువుల 100 సంవత్సరాల కల అని అన్నారు. జనవరి 22న అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ఉంటుందని తెలిపారు. శ్రీరాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా ప్రధాని మోడీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఉన్న ప్రతి దేవాలయాలల్లో స్వచ్ఛత అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 22న ప్రతి హిందువు తమ ఇళ్లలో రామజ్యోతి ఐదు జ్యోతులను వెలిగించాలని ప్రతి దేవాలయంలో ప్రత్యేక పూజలు భజన కార్యక్రమాలు ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య మున్సిపల్ చైర్మన్ పావని మల్లికార్జున్, వైస్ చైర్మన్ అఖిల రాజశేఖర్ రెడ్డి, కౌన్సిలర్ ప్రసన్న బలరాం రెడ్డి, కచ్ వార్ ఎంపిటిసి గవినోళ్ల బలరాంరెడ్డి, కర్ని స్వామి, మంజునాథ్, బ్యాటరీ రాజు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ జన సమితి రాష్ట్ర సదస్సు గోడపత్రిక, కరపత్రాలు విడుదల

## - విభజన హామీలను వెంటనే అమలు చేయాలి - ముసలి శ్యాంప్రసాద్ రెడ్డి. ఐనోల్ వెంకటేష్



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని రెడ్డి భవన్ లో తెలంగాణ జన సమితి రాష్ట్ర సదస్సు గోడపత్రిక.కరపత్రాలను రాష్ట్ర కమిటీ సభ్యులు ముసలి శ్యాంప్రసాద్ రెడ్డి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఐనోల్ వెంకటేష్ తో కలిసి విడుదల చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 21 వ తేదీన హైదరాబాదులోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవనంలో రాష్ట్ర విభజన హామీల అమలు. కేంద్ర ప్రభుత్వ వివక్షతపై రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం హాజరవుతారని కేంద్రం నుంచి రావాల్సినటువంటి విభజన హామీలను అమలుపరచుటకై కృష్ణా జలాలలో రాష్ట్రానికి న్యాయమైన వాటా తేల్చాలని ఉద్యోగ విభజన పూర్తి చేసి తెలంగాణ ఉద్యోగులను వెనక్కి పంపించాలని పెండింగ్ లో ఉన్న రాష్ట్ర సంస్థలను ఆస్తులను విభజించాలని రాష్ట్రంలో ఆర్టికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కాజిపేట్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు భారత రాష్ట్ర సమితి. భారతీయ జనతా పార్టీ లోపాయి కారి ఒప్పందంతో పార్లమెంట్ ఎలక్షన్ లో గెలవాలని ప్రయత్నిస్తుందని టిఆర్ఎస్ బిజెపి రాష్ట్రానికి చేసిందేమీ లేదని పార్లమెంట్ ఎలక్షన్ లో తగిన గుణపాఠం చెప్పాలని మందిరాల పేరుతో మతాల పేరుతో రాజకీయాలు ఎక్కువ రోజులు నడవమని తెలంగాణ ప్రజలు చైతన్యమైనటువంటి వారని కాబట్టి ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే బిజెపికి పడుతుందని వెంటనే రాష్ట్ర విభజన హామీలను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ నాయకుడు శ్రీను యువజన విభాగం మండల అధ్యక్షుడు ఇనుపతుల అజయ్ విద్యార్థి జన సమితి నియోజకవర్గ అధ్యక్షుడు ఎండి గౌడ్ మహేష్ అంజి అనిల్ తదితరులు పాల్గొన్నారు

# అంబిగార్ చౌడయ్య ఆధ్యాత్మిక మార్గం ఆదర్శప్రాయం - ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి




**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** 12వ శతాబ్దంలో ప్రజలకు మూఢ నమ్మకాలు, అప్పటి ఆచాలాలపై అవగాహన కల్పిస్తూ, ఆధ్యాత్మిక మార్గం చూపిన అంబిగార్ చౌడయ్య జీవితం ఎందరికో ఆదర్శప్రాయమని మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. అంబిగార్ చౌడయ్య స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని సూచించారు. క్రిష్ణ మండలంలోని కున్సి గ్రామ నేతలు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి అంబిగార్ చౌడయ్య చిత్రపటాన్ని బహూకరించడంతోపాటు శాలువా కప్పి సత్కరించారు. అంబిగార్ చౌడయ్య జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే ను ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, తదితరులు పాల్గొన్నారు